డిగ్రీ కళాశాలలో చేర్పించండి

ఎల్లారెడ్డిపేట, జూన్ 22: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థులను చేర్పించాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం(సీఎస్), బీఎస్సీ(బీజడ్సీ), బీఎస్సీ(ఎంపీసీ) కోర్సుల్లో సీట్లు ఉన్నాయన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

ఇల్లంతకుంట, జూన్ 22: ప్రగతిలో ఉన్న పనులను వేగంతంగా పూర్తి చేయాలని ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం రంగపేట శివారులోని చెరువు మత్తడి పనులను ఆయన పరిశీలించారు. మత్తడి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT SIRCILLA
O.S.No. 9 Of 2019
Between:
M Vijaya Bhaskar Reddy ...Plaintiff
and
E Parsharamulu & ors ...Defendants
To,
(D2) smt. Boora Renuka, w/o. Parsharamulu (35) Years, Occupation: House Hold r/o H.No. 1-46, Village: Ragudu, Mandalam: Sircilla, Rajanna Sircilla District (TG)

Take notice that the above suit has come up for trail and at this stage the counsel engaged by you reported no instructions and You too are called absent since long time. The said suit is posted for to 27-06-2024.

Therefore you are hereby required to attend the court on said date at 10.30 AM, in default whereof the matter will be decided in your absence.
// by order //
Sd/- **S. Mohan Kumar, Advocate, Sircilla.**

ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కస్తూరి వరలక్ష్మి W/o భగవంత రెడ్డి, R/o. కొనరావుపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క విస్తీర్ణం 484 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 18/1, కొనరావుపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 22-06-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పవర్‌లూమ్ కార్మికుల గోస పట్టదా?

- ఉపాధి కోసం ఇంకెంతమంది ఆత్మహత్య చేసుకోవాలె
- కుడిక్యాల నాగరాజుది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- బాధిత కుటుంబానికి ₹25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి
- పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్

కలెక్టరేట్, జూన్ 22: ఉపాధి లేక ఇంకెంతమంది పవర్‌లూం కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవాలి? సిరిసిల్లలోని పవర్‌లూం కార్మికుల గోస ప్రభుత్వానికి పట్టదా... ప్రభుత్వం వెంటనే వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణతో కలిసి ఆయన మాట్లాడుడారు. ఉపాధి లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తీవ్రమై సిరిసిల్ల పట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన కుడిక్యాల నాగరాజు ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ₹25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు బంద్ చేసి కార్మికులకు ఉపాధి లేకుండా చేసిందన్నారు. గత ఆరు నెలల్లో ఎనిమిది మంది కార్మికులు ఆత్మహత్యకు పాల్పడిన ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. సమావేశంలో పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క దేవదాస్, బెజుగం సురేశ్, సందుపట్ల పొచమల్లు, వేముల మనోహర్, మామిడాల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఎవరూ వీడిన నష్టమేమీలేదు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, జూన్ 22: బీఆర్ఎస్ పార్టీని ఏ ఒక్కరూ వీడిన నష్టంలేదని.. వారి స్థానంలో వందల మంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రభుత్వంలోనూ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత కల్పించారని గుర్తుచేశారు. పోచారం పోయినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమి లేదన్నారు. ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడంలో చూపిన శ్రద్ధ.. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చూపడం లేదని విమర్శించారు. 2029లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కేసుల పేరుతో వేధింపులకు గురిచేయడం దళితులను కించపర్చడమేనన్నారు. దళితులు, తెలంగాణ ఉద్యమకారుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ఏంటో అర్థమవుతుందన్నారు. సమావేశంలో మెట్ట రాజు, కత్తెర వరుణ్, మన్సూర్, అరవింద్, నందు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఏజెంట్లు తీరు మార్చుకోవాల్సిందే

తెలంగాణ చౌక్, జూన్22: నకిలీ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఉపేక్షించేది లేదని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా గల్ఫ్ ఏజెంట్లపై జరిగిన దాడులపై శనివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే వారిని మోసం చేసే ఏజెంట్లపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నజర్ పెట్టిందన్నారు. ఏజెంట్ల చేతిలో మోసపోయి వారు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ఏడాదిలో జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై 34కేసుల్లో 58మందిని అరెస్ట్ చేసి ఇద్దరి జైలుకు పంపినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు వైఖరి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకునేందుకు స్పెషల్ బాంచ్ సీఐని (871 26-56411) ద్వారా సంప్రదించాలన్నారు.

ఒకరి బలవన్మరణం

వేములవాడ రూరల్, జూన్22: హన్మాజీపేట గ్రామానికి చెందిన ఎల్లాల తిరుపతిరెడ్డి(48) మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నాడని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. తిరుపతిరెడ్డి తండ్రి రెండు నెలల క్రితం మృతిచెందాడు. అప్పటి నుంచి మనోవేదనకు గురైన తిరుపతిరెడ్డి మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో శనివారం తన పొలం వద్దకు వెళ్లి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బావిలో పడిన కుక్క

- కాపాడిన ఫైర్ సిబ్బంది

వేములవాడ రూరల్, జూన్ 22: పట్టణంలోని శాత్రాజుపల్లి శివారులో ఐదు రోజుల క్రితం బావిలో పడిన కుక్కను ఫైర్‌స్టేషన్ సిబ్బందితో కలిసి ఓ వ్యక్తి బయటకు తీశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శాత్రాజుపల్లి శివారులోని ఓ బావిలో ఐదు రోజుల క్రితం కుక్క పడింది. బావిలో నుంచి అరుపులు వినిపించడంతో స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్‌స్టేషన్ సిబ్బంది తీవ్ర ప్రయత్నించగా కుక్కను బయటికి రాలేదు. అటుగా వెళ్తున్న మర్రిపల్లికి చెందిన రామచంద్రం బావిలోకి దిగి కుక్కను బయటకు తీశాడు. ఈ సందర్భంగా రామచంద్రంతోపాటు ఫైర్‌స్టేషన్ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

ప్రకటన
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ASP బ్రాండ్ ఆరోగ్య టీ యొక్క డీలర్‌షిప్/ఫ్రాంచైజీ కొరకు రాజన్న - సిరిసిల్ల జిల్లా నుండి ఆసక్తి గల వ్యక్తులను ఆహ్వానించడమైనది. ఆసక్తిగల వ్యక్తులు సంప్రదించగలరు: 9398201328.
ASP ఎంటర్‌ప్రైజెస్
ఆఫీస్: 1-7-502/13, బాకారం, ముషీరాబాద్, హైదరాబాద్-500020

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా లాల లక్ష్మన్ S/o. నర్సయ్య R/o. వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సర్వేనెం.1392, విస్తీర్ణం: 223 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం.8-3-70/B2 గల దానిని "ADITYA BIRLA HOUSING FINANCE LTD"" కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ లాల లక్ష్మన్ గారు ఇట్టి ఇంటి ప్లాటును ముగుగు తిరుమలరెడ్డి S/o. సంజీవరెడ్డి R/o. గ్రామం. సనుగులు మం॥చందుర్తి , జిల్లా॥ రాజన్న సిరిసిల్ల గారి నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.6188/2012 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెంబర్లు: 1107/1991, 148/2005, 3919/2008 గల దస్తావేజులు పోయినవని లాల లక్ష్మన్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో "ADITY BIRLA HOUSING FINANCE LTD" కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.
ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

'స్పోర్ట్స్ స్కూల్' పిలుస్తోంది

- నాలుగో తరగతిలో ప్రవేశానికి రేపు, ఎల్లుండి ఎంపిక పోటీలు

తెలంగాణ చౌక్/వేములవాడ రూరల్/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట, జూన్ 22: ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు హాకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్ల కోసం ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని ఎంఈవోలు పేర్కొన్నారు. 1సెప్టెంబర్2015 నుంచి 31ఆగస్టు 2016 మధ్య కాలంలో జన్మించిన విద్యార్థులు అర్హులని చెప్పారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయిలో సెలెక్షన్ చేసి అడ్మిషన్స్‌కు ఎంపిక చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని మీని స్టేడియంలో నిర్వహించే ఎంపిక పోటీలకు హాజరవ్వాలని ఎంఈవో రఘుపతి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల కోసం వ్యాయామ ఉపాధ్యాయుడు దేవత ప్రభాకర్‌ను (9441773488) సంప్రదించాలన్నారు.

- వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లోని విద్యార్థుల కోసం ఈ నెల 25న నాంపెల్లిలో నిర్మల స్కూల్‌లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని వేములవాడ ఎంఈవో బన్నాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల కోసం హమీద్ (9133 947242), రవీందర్ (9440093 989) ను సంప్రదించాలన్నారు.
- ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 26న పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో బన్నాజి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాల కోసం నంబర్‌ను (9440639560) సంప్రదించాలని సూచించారు.
- ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో ఈ నెల 25న విద్యార్థుల ఎంపిక కోసం పోటీలు నిర్వహిస్తామని పీడీలు తెలిపారు. సంబంధిత విద్యార్హత పత్రాలు విద్యార్థులు పోటీలకు హాజరుకావాలని వారు సూచించారు.
- కోనరావుపేట మండలం నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఈ నెల విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల ఎంపిక కొనసాగుతుందని తెలిపారు. ఇతర వివరాల కోసం నంబర్‌ను (9441456385) సంప్రదించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించండి

వేములవాడ రూరల్, జూన్ 22: మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేములవాడ జడ్పీటీసీ మ్యాకల రవి, బీఆర్ఎస్ నాయకులు శనివారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ ఎంపీపీ బూర వజ్రమ్మ, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, ఎంపీటీసీ ఆర్‌సీరావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, బూర బాబు, మైలారం రాములు ఉన్నారు.

శిక్షణ తరగతులకు న్యాయవాదులు

వేములవాడ టౌన్, జూన్ 22: తెలంగాణ స్టేట్ జ్యుడిషియల్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రెండురోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శనివారం తరలివెళ్లారు. సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, పొత్తూరు అనిల్, వేముల సుధాకర్‌రెడ్డి, రజినీకాంత్, గడ్డం సత్యనారాయణ రెడ్డి,పెంట రాజు, గుజ్జె మనోహర్, కట్కం జనార్ధన్, బొడ్డు ప్రశాంత్, నక్క దివాకర్, అభిలాష్, అంజయ్య తరలివెళ్లారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 22: బొప్పాపూర్‌లో శనివారం గ్రామం మీదుగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ట్రాక్టర్లు గ్రామంలో వెళ్లేటప్పుడు అతివేగం మంచిదికాదని ఆగ్రహించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ప్రజలను శాంతింపజేశారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- బాధిత కుటుంబానికి ₹2లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేత

బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, జూన్ 22: కార్యకర్తల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. పొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి నాలుగు నెలల క్రితం మరణించగా, బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా ద్వారా మంజూరైన ₹2లక్షల చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తనూ కంటికిరెప్పలా కాపాడుకుంటుందని చెప్పారు. పదేండ్లపాటు ప్రతి పథకాన్ని ఇంటింటికీ చేరవేయడంలో కార్యకర్తలు చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రతి కార్యకర్తా కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, నాయకులు పట్నం శ్రీనివాస్, సావన పెల్లి అనిల్, పసుల బాబు, శేఖర్, నర్సయ్య, తిరుపతి, ఎల్లయ్య, శంకర్, కృష్ణకాంత్, సతీశ్, మల్లారెడ్డి, తిరుమల్, సన్నీ ఉన్నారు.

భర్త మందలించాడని..

- మహారాష్ట్రలోని బిలోలి నుంచి వెంకటాపూర్‌కు వచ్చిన మహిళ
- బంధువుల వద్దకు చేర్చిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో బంధువుతో బిలోలికి చెందిన మహిళ

ఎల్లారెడ్డిపేట, జూన్ 22: భర్త మందలించాడని మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బిలోలికి చెందిన ఓ మహిళ వారం క్రితం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చేరుకున్నది. ఇక్కడ యాచకురాలిగా మారగా పోలీసులు గుర్తించి ఆమెను బంధువుల వద్దకు చేర్చారు. పోలీసులు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గ్రామానికి చెందిన దరాంగపూర్ శోభారాణి -గురవయ్య దంపతులు మహారాష్ట్రలోని బిలోలిలో స్థిరపడ్డారు. వీరిద్దరూ ఇంట్లో గొడవపడగా శోభారాణి అలకబూని వారం కిందట సిరిసిల్ల చేరుకున్నది. అక్కడి నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ చేరుకుని భిక్షాటన చేయడం మొదలు పెట్టింది. అనుమానం వచ్చిన గ్రామస్తులు బ్లూకోల్ట్స్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సదరు మహిళను ఠాణాకు తరలించారు. ఆమె వద్ద ఉన్న చిన్న బుక్‌లోని ఫోన్ నంబర్ల ఆధారంగా మాచారెడ్డి మండలం ఎల్లంపేటకు చెందిన ఓ బంధువుకు ఫోన్ చేసి ఆమె వివరాలు చెప్పి శుక్రవారం అతడితో పంపించారు. మరోవైపు తన భార్య ఎల్లారెడ్డిపేట మండలంలో ఉందని గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో శోభారాణి ఆచూకీ వెతుక్కుంటూ గురువయ్య శనివారం సిరిసిల్లకు వచ్చాడు. బస్టాండ్‌లో గురవయ్య తన భార్య ఎల్లారెడ్డిపేటలో ఉందని చెప్పుకొంటూ రోదిస్తుండడం చూసిన ఓ యువకుడు ఎల్లారెడ్డిపేట స్టేషన్‌కు బైక్‌పై తీసుకెళ్లి దింపాడు. ఈ సందర్భంగా పోలీసులు అతని వద్ద వివరాలు తీసుకుని శోభారాణిని బంధువులింటికి పంపించామని తెలిపి బంధువుతో మాట్లాడించడంతో గురువయ్య ఊపిరి పీల్చుకున్నాడు.

ఉద్యానవన తోటలకు రాయితీ విడుదల

కలెక్టరేట్, జూన్ 22: జిల్లాలో ఆయిల్‌ఫామ్ తోటలు సాగు చేసిన రైతులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రావాల్సిన రాయితీ నగదును ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి ఎం జ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 292మంది రైతులకు చెందిన 969 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ తోటలకు సంబంధించిన రాయితీని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అంతర పంటల సాగు, ఆయిల్‌ఫామ్ తోటల యాజమాన్యం కోసం ఎకరానికి ₹2,100 చొప్పున ఏడాదికి ₹4,200 విడుదలైనట్లు వెల్లడించారు. మొత్తం జిల్లాలో ₹40,71, 270 విడుదల చేశారని, రాయితీ నిధులను రైతుల వ్యక్తిగత ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

తెలంగాణ చౌక్, జూన్ 22: సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఇన్‌చార్జి సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సమాచారం మేరకు శుక్రవారం రాత్రి సిరిగిరి చిన్న నర్సయ్య ఇంట్లో దాడులు చేయగా, ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని ఏడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

వరద నీటి సమస్య పరిష్కానికి చర్యలు

- మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్‌పర్సన్ జిందం కళ

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జూన్ 22: వరద నీటి సమస్య పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతుల కల్పించడంలో భాగంగా 16అంశాలతో రూపొందించిన ఏజెండాను పాలకవర్గ సభ్యులు ఆమోదించారని వెల్లడించారు. వానకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధానంగా వరద నీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త చెరువు నుంచి శ్రీనగర్ కాలనీ వరకు ఏర్పాటు చేసిన కచ్చ కాలువ, నెహ్రూనగర్ నుంచి శాంతి నగర్ ప్రధాన కాలువ, కొత్త చెరువు నుంచి కొత్త బస్టాండ్ వరకు మురుగు కాలువ, వెంకంపేట దోభీఘాట్ నుంచి కొత్త చెరువు వరకు గల కాలువతోపాటు ఆయా ప్రధాన మురుగు కాలువల్లో షీల్టు తొలగింపునకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ ఖాళీ స్థలాలు, పార్కుల వద్ద వర్షం నీటి నిలువ కోసం ప్రత్యేక నిర్మాణ పనుల కోసం రూ.12లక్షలు నిధులు కేటాయించామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిరిసిల్ల రూరల్, జూన్ 22: తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్, వేణుగోపాలపూర్‌లో ఇటీవల పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సాయి, బాలయ్య తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు
- అల్మాస్‌పూర్, కనగర్తి గ్రామాల్లో విస్తృత పర్యటన

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంఎచ్‌వో సుమన్‌మోహన్‌రావు

కోనరావుపేట, జూన్ 22: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు సూచించారు. కనగర్తి గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. వానకాలం నేపథ్యంలో ఇంటింటికీ తిరుగుతూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంట్లో పడి ఉన్న పాత వస్తువులలో వర్షం నీరు నిల్వకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉం టూ ప్రతి రోజూ జ్వర సర్వే నిర్వహించాలన్నారు. ఇక్కడ వైద్యాధికారి వేణుమాధవ్, హెచ్ ఈవో లింగం, సూపర్‌వైజర్ రషీద్, ఏఎన్‌ఎం సరోజన, ఎంహెచ్‌పీ సన్నిహిత, కార్యదర్శి కవితరెడ్డి, తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 22: ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో సుమన్